విశ్రాంత ఉద్యోగుల దినోత్సవ వేడుకలు



విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న సత్యనారాయణ

జన్నారం, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగల సంఘ భవనంలో మంగళవారం విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డీ కృష్ణ సమక్షంలో 10 మంది విశ్రాంత ఉద్యోగులు, 8 మంది సీనియర్ సీటిజన్లను ఆ సంఘం కన్వీనర్లు అడ్డగూరి భూమన్న, గోపి సత్యానారాయణ సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి సత్యనారాయణ, మండలాధ్యక్షుడు అడ్డగూరి భూమన్న, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, సీనియర్ సీగిజన్ల మండల కన్వీనర్ గోపి సత్యనారాయణ, శెట్టి సత్యనారాయణ రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం కమిటీ

రాఘవరెడ్డి

మహిపాల్ రెడ్డి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 17 : రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం నస్పూర్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గాన్ని సీసీసీలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా అనుమాండ్ల వెంకట్‌రెడ్డి, అధ్యక్షుడిగా మోతె రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాకాల మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, అధికార ప్రతినిధిగా ఆళ్ల రాజేందర్‌రెడ్డి, ఏడుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది ఆర్గనైజింగ్ కార్యదర్శులు, పది మంది ముఖ్య సలహాదారులు, నలుగురిని సలహాదారులుగా, జిల్లా కార్యదర్శిగా గొట్టం తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దూదిపాల విజయపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

కోలిండియా స్థాయిలో రాణించాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం శ్రీనివాస్

రెబ్బెన, డిసెంబర్ 17 : సింగరేణి జట్టు క్రీడాకారులు కోలిండియాస్థాయిలో రాణించి, ఏరియాకు పేరు తేవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ) 91వ వార్షిక క్రీడ పోటీల్లో భాగంగా గోలేటి భీమన్న క్రీడామైదానంలో మంగళవారం కంపెనీస్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జీఎం ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల పతకం ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రికెట్ పోటీలు ప్రారంభించారు. మదారం టౌన్‌షిప్‌లోని ఎల్బీ స్టేడియం చేరుకొని క్రీడాకారులతో మాట్లాడి ప్రోత్సహించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆరు జట్లు పాల్గొనగా పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సివిల్(ఎస్ఈ) మదీన బాషా, సీనియర్ పీవో ప్రశాంత్, సీనియర్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

స్ట్రక్చర్ సమావేశం

రెబ్బెన, డిసెంబర్ 17 : బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయంలో మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ యూనియన్‌తో స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏరియా జీఎం శ్రీనివాస్, ఉన్నతతాధికారులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారం కోసం హామీ ఇచ్చినట్లు ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి తెలిపారు. గోలేటిటౌన్‌షిప్, మదారం టౌన్ షిప్‌నకు కలుషిత నీరు సరఫరా అవుతున్నదని, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, గోలేటి సీహెచ్‌పీ ఉద్యోగులకు ఓటీ అందించాలని, భీమన్న క్రీడామైదానంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుతో పాటు, సీఈఆర్ క్లబ్‌లోని జిమ్‌లో మెటీరియల్ అందించాలని, గోలేటి, మదారం సివిల్ డిపార్టుమెంట్లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిష్కరించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరినటుల పేర్కొన్నారు. అధికారులు జీఎం శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, ఖైర్‌గూడ ఓసీపీ పీవో నరేందర్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి, సివిల్(ఎస్ఈ) మదీన బాషా, సీనియర్ పీవో శ్రీనివాస్, ఈఈ రాజేంద్రప్రసాద్, ఏఐటీయుసీ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు ఎస్ తిరుపతి, బయ్య మొగిలి, శేషశయనరావు, జూపాక రాజేశ్, అనంద్, జగ్గయ్య, మారం శ్రీనివాస్, రామయ్య, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్కే న్యూటెక్' ఆదర్శం

శ్రీరాంపూర్, డిసెంబర్ 17 : ప్రమాదాల నియంత్రణలో ఆర్కే న్యూటెక్ గని ఆదర్శంగా నిలుస్తున్నదని సేఫ్టీ కమిటీ కన్వీనర్ జీఎం (పర్యావరణం) బీ సైదులు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనిపై మంగళవారం 55వ రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. గనిని సేఫ్టీ కమిటీ అధికారులు సందర్శించి, రక్షణ చర్యలు పరిశీలించారు. కళాకారులు జంపయ్య, గజ్జెల్లి రాజలింగ్ నాటిక ప్రదర్శణలు, పాటలు అందరినీ ఆలోచింపచేశాయి. ఏజెంట్ రాజేందర్, అదనపు మేనేజర్ కట్ట శ్రీధర్, ఎస్ఎస్‌వో ఉజ్వల్ బందోపాధ్యాయ, డీవైఎస్ఈ రాధాకృష్ణ, జూనియర్ సర్వేయర్ దామోదర్, శ్రీనివాసరావు, మెడికల్ సూపరింటెండెంట్ జయవాణి, గని మేనేజర్ స్వామి రాజు, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మందమర్రి, డిసెంబర్ 17 : మందమర్రి ఏరియా జీవీటీసీని రక్షణ బృందం తనిఖీ చేసింది. సేఫ్టీ కమిటీ కన్వీనర్, కొత్తగూడెం ఎస్‌వోటూ జీఎం జీవీ కోటిరెడ్డి మాట్లాడారు. ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ ఎం రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం బీపీఏ వీటీసీ విజయ్ సింగ్, ఎస్ఈ అశోక్ కుమార్, జీవీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంచిర్యాల శాఖ, మంచిర్యాల టవర్స్, IB చౌరాస్తా, మంచిర్యాల-504 208, ఇ-మెయిల్: ubin0561011@unionbankofindia.bank : టెలిఫోన్ - 08736-253588.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 15,31,622.52 /- (పదిహేను లక్షల ముప్పై ఒకటి వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: 1. శ్రీ ముక్కా శ్రీధర్ గారిని . సహ దరఖాస్తుదారు/హామీదారు: శ్రీ చింతల సత్యనారాయణ గారిని** కోరుతూ 30.09.2024 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 డిసెంబర్, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30.09.2024 నాటికి **రూ. 15,31,622.52 /- (పదిహేను లక్షల ముప్పై ఒకటి వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తెలంగాణ - 504208, మంచిర్యాల జిల్లా, SRO మంచిర్యాల, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధులలో, ఇంటి నం. 13-253/1 దగ్గర, 168.75 చ.గజాల విస్తీర్ణపు ప్లాటు, గర్మిళ్ళ శివారులోని కోడ్ నం. 83, సర్వే నం. 86/13లో గల ఇంటి ఆస్తి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: మట్ట బాల్ రాజ్ రెడ్డి భూమి, పశ్చిమం: మున్సిపల్ రోడ్, ఉత్తరం: కె. శ్రీనివాస్ కాంపౌండ్ వాల్, దక్షిణం: గంప శ్రవణ్ భూమి.

తేదీ: 17.12.2024
ప్రదేశం: మంచిర్యాల
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన

- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- లగచర్ల గిరిజన రైతుల అరెస్టులపై బీఆర్ఎస్ నాయకుల నిరసన
- జిల్లాలో అంబేద్కర్ విగ్రహాలకు వినతులు



కాసిపేట : కాసిపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల టౌన్, డిసెంబర్ 17 : రాష్ట్రంలో ప్రజాపాలన లేదని, ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతున్నదని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్ల గ్రామానికి చెందిన గిరిజన రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పిలుపుమేరకు మంచిర్యాల పట్టణంలో మంగళవారం నాయకులు నిరసన వ్యక్తంచేశారు. ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్న ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. సీఎం తన కుటుంబ సభ్యులకు లబ్ధిచేకూర్చేందుకు లగచర్లలో భూములను లాక్కోవాలని చూస్తే అక్కడి రైతులు ఎనిమిది నెలలుగా అడ్డుకుంటున్నారని గుర్తుచేశారు. తమ భూములను లాక్కోవద్దని ఎంత మొర పెట్టుకున్నా వినకుండా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. అధికారులు సర్వే కోసం వెళ్లినపుడు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారని, ఆ సమయంలో తమపై ఎలాంటి దాడీ జరుగలేదని స్వయంగా కలెక్టర్ చెప్పినా అక్రమంగా కేసులు పెట్టారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అక్రమ కేసు పెట్టించారన్నారు. లగచర్లపై అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రైతులకు అన్ని విధాలా మేలు చేసింది కేసీఆర్ సర్కారేనని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోగుల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అబద్ధాల పునాదుల మీద ఏర్పడ్డది కాంగ్రెస్ ప్రభుత్వమని, రోజుకో సమస్య సృష్టించి అసలు విషయాలను పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్లాసు కాంతయ్య, బీఆర్ఎస్ మంచిర్యాల పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు శ్రీరాముల మల్లేశ్, సుంకరి రమేశ్, తోట తిరుపతి, శ్రీపతివాసు, ఎడ్ల శంకర్, పడాల శ్రీనివాస్, కార్ల తిరుపతి, పెంట ప్రదీప్, రమేశ్ యాదవ్, రమణారావు, నస్పూర్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, పవన్, ఎండీ హైమద్, సంపత్, హాజీపూర్ మండలాధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, కాటం రాజు, ప్రశాంత్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, డిసెంబర్ 17 : చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి ప్రతం అందజేశారు. నియోజకవర్గస్థాయి నాయకుడు రాజా రమేశ్ మాట్లాడుతూ.. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేసి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, కోటపల్లి సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, మున్సిపాల్ కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, దోమకొండ అనిల్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, అరీఫ్, నాయిని సతీశ్, జడల మల్లేశ్, అశిష్, గోపి, నయాబ్, కొండపర్తి వెంకటరాజం, బోగె భారతి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, డిసెంబర్ 17 : బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు వినతిప్రతం సమర్పించారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ హాజరై, మాట్లాడారు. గిరిజన, దళిత రైతులపై అక్రమ కేసులు ఎత్తివేసి, వారిని విడుదల చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వాజిద్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్, మాజీ కౌన్సిలర్ లింగంపల్లి రాములు, కార్యదర్శి రెవెల్లి రాజలింగు, మండల అధికార ప్రతినిధి, కొమ్మెర లక్ష్మణ్, ఆసాది మధు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, డిసెంబర్ 17 : కాసిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచులు బోయిని తిరుపతి, దుర్గం సూర్య ప్రకాశ్, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్, కాసిపేట గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, వ్యవసాయ కమిటీ సభ్యుడు జాడి రాంచందర్, నాయకులు లంక లక్ష్మణ్, అక్కెపల్లి బుగ్గరాజు, సుధాకర్ రెడ్డి, దుర్గం సాగర్, గంగాధరి రాజేశం, కుమ్మరి శేఖర్, గుమాస సుధాకర్, సత్రవేణి మల్లేశ్, భీంరావ్, నవీన్, యూత్ నాయకులు బోయిని సాయి కిరణ్, జీకే కేశవ్, ఎస్‌కే అలీం, గిన్నె సత్తి, పేరం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మచ్చ అశోక్, కైలాష్, గోనె రవి, సంజీవ్, ఆత్రం మహేశ్, గోలెం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, డిసెంబర్ 17 : నెన్నెలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు పెట్టి, జైలుపాలు చేసిందని మండలాధ్యక్షుడు పంజాల సాగర్‌గౌడ్ మండిపడ్డారు. పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, పురంశెట్టి తిరుపతి, ఇబ్రహీం, మసూద్‌ఖాన్, రవీందర్, అరుణ్, యేసు, లింగయ్య పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, డిసెంబర్ 17 : మందమర్రిలోని సింగరేణి పాఠశాల వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజారమేశ్, పట్టణాధ్యక్షుడు జే రవీందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. గిరిజన రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర ఉపాధ్యక్షుడు బడికెల సంపత్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేశ్, ఎండీ అబ్బాస్, తోట సురేందర్, అల్లంల పవ్వయ్య, రవీందర్, నర్సింగ్, రాజ నర్సు, రాం సురేశ్, చిన్న మహబూబ్, పాణి, ఓదెలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, పట్టణాధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, ఫజల్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, శ్రీనివాస్ పేరం, జాడి గంగాధర్, రాములు నాయక్, రాగుల శంకర్, వోలాల నర్సాగౌడ్, లెక్కల మల్లయ్య, నర్సయ్య కడర్ల, రవి, నరేశ్‌గౌడ్, ప్రభుదాస్, అడెపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, డిసెంబర్ 17 : కోటపల్లి మండలం మల్లంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొట్టె నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ శేగం లస్మయ్య, మాజీ సర్పంచ్ అక్కల మధూకర్, కామెర గోపాల్, నీల కళాదర్ తదితరులు వినతి పత్రం సమర్పించారు.

ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 17 : రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతున్నదని సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అలీబిన్ హైమద్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు జాబోరే రవీందర్, నాయకులు బూసి భీమేశ్, సలాం, సీహెచ్ రవి, నిసార్, బలరాం నాయక్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 17 : కాగజ్‌నగర్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, గిరిజన రైతులపై అణచివేత చర్యలు చేపడుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లెండుగురే శ్యాంరావ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెన్నెలలో బీఆర్ఎస్ నాయకులు..



కోటపల్లి : మల్లంపేట గ్రామంలో..

సమష్టికృషితో ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యం

శ్రీరాంపూర్, డిసెంబర్ 17 : సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాల సాధన సాధ్యమవుతుందని మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ కన్వీనర్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. జీఎం ఆఫీస్‌లో మంగళవారం సెక్యూరిటీ సిబ్బంది, ఎంవీటీసీ, డిస్పెన్సరీ, వర్క్‌షాప్, స్టోర్స్ ఉద్యోగులకు మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, డీవైజీఎంలు చిరంజీవులు, ఆనంద్‌కుమార్, రామకృష్ణ, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఇన్‌చార్జి డీవైజీఎం రాజేశ్వర్, స్టోర్ డీవైజీఎం మల్లయ్య, వర్క్‌షాప్ ఎస్ఈ రామిరెడ్డి, డీవైపీఎం దేవేందర్‌రెడ్డి, ఆడిటర్ శేషుకుమారి, పిట్ కార్యదర్శి రాంచందర్, సదానందం, కుమారస్వామి పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, డిసెంబర్ 17 : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సీఎస్పీలో ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, రాజన్న (డీజీఐఈడీ), పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్వీకే ప్రసాద్(డీజీఎంఎఫ్‌అండ్ ఎం), వెంకటరమణ (డీజీఎం ఈ అండ్ ఎం), ఎస్ ఈ చంద్రమమౌళి, డీవైపీఎం మైత్రేయ బంధు, ఉద్యోగులు పాల్గొన్నారు.

8వ రోజూ సమగ్ర శిక్షా ఉద్యోగుల ధర్నా

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 17 : తమ సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌తో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన ధర్నా మంగళవారంతో ఎనిమిదో రోజుకు చేరుకున్నది. కాగా, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, వాంకిడి ఎంఈవో శివచరణ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభోద్ కుమార్ వారికి మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు శృతిక, తుకారం, నాగసుధ, నగేశ్, సంతోష్, సందీప్, నలంద, అరుణ, సుమలత, మోహన్, వెంకటరమణ, సత్యనారాయణ, పవన్ ఉన్నారు.

నస్పూర్, డిసెంబర్ 17 : సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యలను వినూత్నంగా వివరించారు. సామూహిక ప్రతిజ్ఞ ద్వారా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కోటే శంకర్, కార్యదర్శి రాసపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

భీమారం, డిసెంబర్ 17 : భీమారం రైతు వేదికలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారంరెడ్డి హాజరయ్యారు. 60 ఏళ్లుపైబడిన ఎస్సీ, ఎస్టీలు, మైనర్లకు బీపీఎల్ ఫ్యామిలీలకు ఉచిత న్యాయ సేవలను లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అందించనున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుధాకర్, ఏఈవో అరున్, తదితరున్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

తాండూర్, డిసెంబర్ 17 : తేమ విషయంలో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సీసీఐ, మార్కెట్ కమిటీ అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులను బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ఆదేశించారు. రేపల్లెవాడ వద్ద గల శ్రీరామ, మహేశ్వరి జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి తూకం, రైతుల పట్టా పుస్తకాలు, ఆధార్ కార్డుల అప్‌లోడ్ త్వరగా అయ్యేలా చూడాలని కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బందికి సూచించారు. తూకం విధానం పరిశీలించి, కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. ఆర్డీవో వెంట తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఏఎంసీ సెక్రటరీ సిద్ధం భాస్కర్, గిర్దావార్ ఇజాజుద్దీన్, జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులున్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మంచిర్యాల అర్బన్,